RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 275 పేజీలు - 08 ఆదివారం 30 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

### - తక్షణ సాయం అందించాలని మోడీకి లేఖ



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు29: నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు. వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర సదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో మిగతా2లో...



## 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

### - సర్క్యులర్ విడుదల చేసిన కార్యదర్శి

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు29: తెలంగాణ శాసనసభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి అధికారిక సర్క్యులర్ జారీ చేశారు. సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటల నుంచి సభలు ప్రారంభమవుతాయని పేర్కొంటూ అసెంబ్లీ అధికారులు శాసనసభ సభ్యులతో పాటు శాసన మండలి సభ్యులకు కూడా సమాచారాన్ని అందిస్తూ సర్క్యులర్‌ను పంపించారు. తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్‌లోనే నిర్వహిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మిగతా2లో...

## తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం

- చిన్ననీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి రైతు కమిషన్ నివేదిక



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు29: తెలంగాణలో చెరువుల పరిరక్షణ, చిన్న నీటిపారుదల వ్యవస్థ బలోపేతం దిశగా వ్యవసా య, రైతు సంక్షేమ కమిషన్ కీలక సూచనలు చేసింది. చిన్న నీటిపారుదల వ్యవస్థను ప్రత్యేకం గా పునరుద్ధరించడంతో పాటు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను సమన్వయం చేస్తూ కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థను తీసుకురావాలని సిఫారసు చేసింది. చిన్న నీటిపారుదలపై రూపొందించిన నివేదికను కమిషన్ ప్రతినిధి బృందం శనివారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించింది. ఈ సంద ర్భంగా రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గంగాధర్, ఎం. భవానీరెడ్డి పాల్గొన్నారు. మిగతా2లో...

## ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

### ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌లలో పర్యటించనున్న మోడీ



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 29: ప్రధాని నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధం అయ్యారు. రెండు దేశాల విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మిగతా2లో...

## నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

- పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం
- గ్రామాల్లో సమస్యలపై నేరుగా తెలుసుకున్న మంత్రి
- అక్కడిక్కడే పలువురు అధికారులకు ఆదేశాలు






## ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

కేబినేట్ పునర్వ్యవస్థీకరణతో కొత్తదనం తేవాలి
మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు29: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. మిగతా2లో...

## భవిష్యత్ పోరాటాలపై బిజెపి కసరత్తు

- 22ఎ భూములపై త్వరలోనే కార్యాచరణ
- పార్టీ నేతలతో బిజెపి చీఫ్ రామ్ సమీక్ష




## గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ


- బ్యాండ్ అంబాసిడర్‌గా కపిల్ దేవ్ ● మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి




తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు29:పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించు కుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. శామీర్‌పేట సమీపంలోని జవ హర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జా తీయ పర్యాటక, క్రీడా రంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా క్రీడలు, పర్యాటక రంగాలు రెండింటినీ మిళితం చేస్తూ తెలంగాణను 'గోల్ఫ్ టూరిజం హబ్'గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్ర పర్యాటక , మిగతా2లో...

## ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

### వడ్డీలకే సంపాదన అంతా ఖర్చు చేస్తున్నాం: మంత్రి పొంగులేటి



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు29: ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగడంలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రం అంటూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక తాము ఎంతో యాతన పడుతు న్నామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతన కల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. మిగతా2లో...



## 92.86 లక్షల ఓట్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన

- సర్ ప్రక్రియ గడువును మరో నాలుగు వారాలు పొడిగించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి సిఎం రేవంత్ రెడ్డి లేఖ

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు29: ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన మిగతా2లో...

# ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో ప్రధాని మోదీ ఉజ్బెకిస్తాన్‌లో ద్వైపాక్షిక పర్యటన చేయనున్నారు. తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి ఇది నాలుగో పర్యటన కానుంది. ఈ పర్యటనలో భారత్, ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు.. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారంపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. అలాగే డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి.భారత్ 'విక్షిత్ భారత్ 2047' అభివృద్ధి దార్శనికతతో పాటు ఉజ్బెకిస్తాన్ 'ఉజ్బెకిస్తాన్-2030' అభివృద్ధి ప్రణాళికలపై కూడా ఇరు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి జరగనుంది. భవిష్యత్‌లో ఆర్థిక, సాంకేతిక, మౌలిక వసతుల రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలను పరిశీలించనున్నారు. తాష్కెంట్‌లో ప్రధాని మోదీ పలు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనను న్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించడంతో పాటు తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్ లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శించనున్నారు. ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లో పర్యటించనున్నారు. కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బిష్కెక్ కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా 26వ షాం ఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. 25వ వార్షికో త్సవం సందర్భంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగను ంది. 2017 నుంచి భారత్ అక్షలో పూర్తి సభ్యదేశ ంగా కొనసాగుతోంది. సమావేశంలో భద్రత, అనుసం ధానం, ప్రాంతీయ సహకారం, అభివృద్ధి అవకాశాలపై భారత ప్రాధాన్యతలను ప్రధాని మోదీ ప్రస్తావించ నున్నారు. సభ్యదేశాల నేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అలాగే కిర్గిజ్ రిపబ్లిక్‌లో జరిగే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు. మధ్య ఆసియా సాంస్కృతిక వారస త్వానికి ప్రతీకగా నిలిచే ఈ క్రీడలు ప్రాంతీయ సాంస్కృ తిక సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.

# భవిష్యత్ పోరాటాలపై బిజెపి కసరత్తు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు29:** తెలంగాణలో తమ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కసరత్తులు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ గొంతుకను వినిపిస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన ఫీజు బకాయిల చెల్లింపు కోసం ఇటీవల దీక్ష నిర్వహి ంచిన విషయం తెలిసిందే. మరో రెండు పోరాటాలకు బీజేపీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. 22-ఏలో చేర్చిన భూమి సంబంధించిన బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల 5,6 తేదీల్లో టీబీజేపీ నేతలు మరో దీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయ నున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ బలాబలా లపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసె ంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.

# ౨౨.౮౬ లక్షల ఓట్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర పరిశీలన అవసరమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అభ్యంతరాలు,క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలన్నారు. నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండలస్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని కోరారు. ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. ప్రక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని.. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో దాదాపు 130 ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ గోల్ఫ్ కోర్సును నిర్మించనున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే క్రీడాకారులను, పర్యాటకులను ఆకట్టుకునేలా దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేయనున్నారు. దీంతోపాటు, ప్రకృతి అందాలకు నిలయమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల వద్ద మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సును అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఈ రెండింటిని నిర్మించి, పర్యాటకులకు ఉన్నత స్థాయి వసతులను కల్పించనున్నారు. భారీ ప్రాజెక్టులతో పాటు తెలంగాణ పర్యాటక , క్రీడారంగాలను ప్రపంచస్థాయిలో ప్రచారం చేసేందుకు ప్రముఖ భారతీయ క్రికెట్ దిగ్గజం, గోల్ఫ్ క్రీడాభిమాని కపిల్ దేవ్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయనకున్న ప్రపంచవ్యాప్త గుర్తింపు ద్వారా విదేశీ పర్యాటకులను, పెట్టుబడిదారులను తెలంగాణ వైపు ఆకర్షించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం. ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి కేవలం పర్యాటక ఆదాయం మాత్రమే కాకుండా, స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విదేశీ పర్యాటకుల రాకతో హోటల్, రవాణా రంగాలకు కూడా మహర్దశ పడుతుంది. ప్రకృతి సౌందర్యం, ఆధునిక క్రీడా వసతుల మేళవింపుతో తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

**తొలి అక్షరం/సిద్దిపేట,ఆగస్టు29:** పల్లె పల్లెకు పొన్నం అన్న,పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దండేపల్లికి నూతన గ్రామ పంచాయతీ భవనం, వీఓ భవనాలు, అంతర్గత సీసీ రోడ్లు, పలు ప్రధాన రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న కాలువ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, నీటి సంరక్షణకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించడం జరిగింది. ÷-రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు యువత క్రీడల వైపు దృష్టి సారించేలా క్రీడా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దండేపల్లిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నాం.సమస్యలను స్వయంగా విని, అధికారులతో అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన లక్ష్యం. దండేపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఇకపోతే సూరారం గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత.. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో 'ప్లలె ప్లలెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసు కోవడం జరిగింది. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికా రులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ప్రజా పాలనలో సూరారం గ్రామానికి 26 ఇందిరమ్మ ఇళ్లు, 475 పెన్షన్లు, 665 కుటుం బాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 158 కొత్త రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కళ్యాణలక్ష్మి తదితర సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరడం జరిగింది. సూరారం ప్రజల విజ్ఞప్తి మేరకు హుజురాబాద్-హనుమకొండ మధ్య సూరారం మీదుగా ఆర్టీసీ బస్సు నడిపించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. సూరారం-పొలాడ్ పల్లి మధ్య బ్రిడ్జి, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఇప్పటికే సుమారు రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తాం. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాల పరి రక్షణకు సహకరించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు 1,200 స్టీల్ బ్యాంక్ కిట్లు అందించడం జరిగింది. యువత క్రీడల వైపు దృష్టి సారించేలా సూరారం గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా ప్రక్రియ కొనసాగుతోంది. ఎలాంటి పైరవీలు అవ సరం లేదని స్పష్టం చేయడం జరిగింది. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబి తా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.

# నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసరమైన ఆహారం, మందులు, నివాసం వంటి అత్యవసర సదుపాయాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల కారణంగా నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు కూడా చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. వారిని గుర్తించి సురక్షి తంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

# 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

అంతేకాకుండా మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి ఈ చర్చలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలను లోతుగా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలు, రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే ఈ అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారనున్నాయి.

# తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో నీటి భద్రత, వ్యవసాయ రంగ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపా ధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరమని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చిన్న నీటిపారుదల చట్టాన్ని రూపొందించాలని సూచించింది. చెరువుల పూర్తి నీటి నిల్వ మట్టం సరిహద్దులను తక్షణమే గుర్తించి, ఆక్రమణలను తొలగించి శాశ్వతంగా పరిరక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. నీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, చిన్న చెరువులు, ఇతర చిన్న నీటి వనరులను పెద్ద నీటిపారుదల వ్యవస్థలతో అనుసంధానించే విధానాన్ని రూపొందించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా గత రెండేళ్లలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. కమిషన్ పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిపై మరింత దృష్టి పెట్టాలని, ఉద్యానవన పంటల సాగును పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుపైనా కమిషన్ ప్రత్యేకంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. చెరువుల పునరుద్ధరణతో పాటు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే అంశాలపై కూడా కమిషన్ మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు.

# ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏని రద్దు చేయాలని సూచించారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్దిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

- గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా కార్యక్రమాలు..
- పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు29:** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, క్రీడా శాఖ అధికారులు, హాకీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి మంత్రి వాకిటి శ్రీహరి, ఛైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, అధికారులు, క్రీడాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ హాకీ లీగల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. భారతీయ క్రీడాస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని కొనియాడారు. ధ్యాన్‌చంద్ తన అద్భుతమైన ఆటతీరు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో భారత హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ఆయన జీవితం ప్రతి క్రీడాకారుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆటలపై మక్కువ, ఏకాగ్రత, క్రమశిక్షణ ఉంటే విజయాన్ని సాధించవచ్చని మంత్రి అన్నారు. ప్రస్తుత తరం యువత సోషల్ మీడియా రీల్స్‌పై కాకుండా తమ భవిష్యత్తు కోసం క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. రీల్స్ కోసం కాకుండా.. రియల్ లైఫ్ కోసం ఆటలు ఆడండని మంత్రి యువ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో? తెలంగాణను క్రీడారంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతులు, శిక్షణ, ప్రోత్సాహం అందిస్తూ తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# ఓటర్ల జాబితా సవరణలో ప్రతి అర్హుడి పేరు ఉండాలి

**- అంకిరెడ్డిగూడెంలో ఎస్ఐఆర్ పై అవగాహన సమావేశం.. ఇంటింటి సర్వేకు సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ఆదేశం**

**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, వివరాల మార్పులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. గతంలో గ్రామంలో 1,427 మంది ఓటర్లు ఉండగా, పరిశీలన అనంతరం 94 మంది ఓటర్ల పేర్లు తొలగించడంతో ప్రస్తుతం 1,333 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. గ్రామంలో రెండు ఎన్నికల బూత్‌ల పరిధిలో ఓటర్ల జాబితా కొనసాగుతోందని, ప్రస్తుతం 274 మంది ఓటర్ల వివరాల్లో సవరణలు




అవసరమైనట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. సవరణలు అవసరమైన ప్రతి ఓటరును బి ఎల్ ఓ లు ఇంటింటికీ వెళ్లి సంప్రదించి, సంబంధిత వివరాలను తెలియజేయడంతో పాటు అవసరమైన ఆధారాలను సేకరించాలని సూచించారు. అలాగే అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. అర్హత ఉన్న ఒక్కరూ ఓటు హక్కుకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సెప్టెంబర్ 15వ తేదీన గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చౌటుప్పల్ ఏం ఆర్ ఓ ఆధ్వర్యంలో సవరణ ఓటర్ల పరిశీలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సవరణలు ఉన్న ప్రతి ఓటరుకు ఈ విషయాన్ని ముందుగానే తెలియజేసి, వారు తప్పనిసరిగా పరిశీలన కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని బి ఎల్ ఓ బొల్లు అండాలు, అంగన్వాడీ టీచర్ నల్ల జయప్రదలకు సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత ఆధారాలతో సవరణ చేయించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వలందాస్ మహేష్ గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు పెండెం లక్ష్మీ, యాట శంకరయ్య, దొడ్ల సెట్టయ్య గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, పర్ని శ్రీధర్ రెడ్డి, బొమ్మని సత్తయ్య గౌడ్, ముద్దం అంజయ్య గౌడ్, గంగాపురం పాండు గౌడ్, పంచాయతీ కార్యదర్శి, ముద్దం అలివేలు, మంజులతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ హైస్కూల్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 29:** మండలంలోని వెలికట్ట శివారులో ఉన్న వికాస్ హైస్కూల్ బ్రాంచ్ లో జాతీయ క్రీడా దినోత్సవ (నేషనల్ స్పోర్ట్స్ డే) వేడుకలను శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. భారత హాకీ దిగ్గజం, 'హాకీ మాంత్రికుడు' మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు పలు రకాల ఆట వస్తువులను, క్రీడా పరికరాలను ప్రదర్శిస్తూ ధ్యాన్‌చంద్ యొక్క గొప్పతనాన్ని, సాధించిన విజయాలను కొనియాడారు. మేజర్ ధ్యాన్‌చంద్ సాధించిన విజయాల వెనుక నిరంతర సాధన, అంకితభావం మరియు క్రమశిక్షణ ఉన్నాయని, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రీడలు కూడా మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. క్రీడలు గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని, క్రమశిక్షణను, జట్టుగా పనిచేసే నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. భవిష్యత్తులో పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బండి నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ వెలిశాల రాజు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పి.ఈ.టి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి అక్షరం కథనానికి స్పందించిన ఫారెస్ట్ అధికారులు

**- చెట్ల నరికివేతపై అధికారుల ఆరా..క్షేత్రస్థాయిలో పరిశీలనకు చర్యలు**

**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు29:** చిన్నకొండూరు గ్రామ పరిధిలో చెట్ల నరికివేతపై తొలి అక్షరంలో ప్రచురితమైన వార్తా కథనానికి ఫారెస్ట్ అధికారులు స్పందించారు. చెట్లను విచక్షణారహితంగా నరికివేస్తున్నారంటూ వెలువడిన కథనం అధికారుల దృష్టికి వెళ్లడంతో సంబంధిత అధికారులు స్పందించి ఘటనపై వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. చెరువు పరిధిలో చెట్ల నరికివేతకు సంబంధించి అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగానే చెట్ల తొలగింపు జరిగిందా? అనే అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఒకవైపు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిస్తుండగా.. మరోవైపు చెట్ల నరికివేతకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకోవడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల సంరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమంగా చెట్లను నరికివేసినట్లయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. తొలి అక్షరంలో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ...చెట్ల నరికివేతపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.






# మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా రాకేష్ ఎనమాల





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 29:** మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా గోపాలగిరి గ్రామానికి చెందిన రాకేష్ ఎనమాల,వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండాల బిక్షం లు ఏకగ్రీవంగా ఎన్నిక ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మాల మహానాడు అధ్యక్షులు రాకేష్ ఎనమాల మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, పి.వి. రావు, ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని మాలల సమస్యలు,హక్కుల కోసం నిరంతరం పోరాడతానని, జిల్లాలోని సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు తీసుకుంటూ మాల మహానాడును మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దాసరి ప్రకాష్, గుర్రాల లింగన్న , జిల్లా ఇంచార్జిలు మాదరి ప్రశాంత్, గోడిశాల సంజీవ లకు రాకేష్ ఎనమాల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బాకీ కార్డులతో కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి**

**సెప్టెంబరు 2 నుంచి వారం రోజుల పాటు బీఆర్ఎస్ కార్యక్రమాలు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 29:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా వాటిని నెరవేర్చకుండా ప్రజలను దగా చేస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బాకీ కార్డుల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామగ్రామాన పర్యటిస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వ పరిపాలనా వైఫల్యం, అవినీతిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఆయా వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల మేరకు రావాల్సిన బకాయిలను మరోసారి బాకీ కార్డుల ద్వారా ప్రజలకు గుర్తు చేయాలని సూచించారు. రైతు కూలీలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, యువతకు ప్రతినెలా ఇస్తామని ప్రకటించిన ఆర్థిక సహాయం ఎంత మేరకు పేరుకుపోయిందో బాకీ కార్డుల ద్వారా ప్రజలకు వివరించాలని దయాకర్ రావు అన్నారు. నియోజకవర్గంలో మహిళలు, రైతులు, యువకులు, విద్యార్థులు, దళితులు, బీసీలు, గిరిజనులు తదితర వర్గాలను ప్రత్యేకంగా కలుస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. గతంలో ఇచ్చిన హామీలతో పాటు ఆయా వర్గాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను కూడా కార్యక్రమాల్లో ప్రధానంగా ప్రస్తావించాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలులో జరిగిన జాప్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కొత్త తరానికి కాంగ్రెస్ మోసాలు తెలిసేలా సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగించుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లో ఎండగట్టేందుకు సెప్టెంబరు 2 నుంచి వారం రోజుల పాటు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు దయాకర్ రావు తెలిపారు. పార్టీ ముఖ్యనేతలు, నాయకులు ఈ వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు పసుమర్తి సీతారాములు, బిందు శ్రీనివాస్, అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, మాలోత్ కాలు నాయక్, అంకుష్, కర్నే నాగరాజు, ధరావత్ జైసింగ్ నాయక్, రాయిశెట్టి వెంకన్న, పేర్ల జంపన్న, భవానీలత, మౌనిక సంతోష్, టికు నాయక్, ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఐని కలిసిన మేచరాజుపల్లి గ్రామ ఉప సర్పంచ్ వెంకన్న




**తొలిఅక్షరం/నెల్లికుదురు ఆగస్టు 29:** నెల్లికుదురు మండలం నెల్లికుదురు సబ్ ఇన్స్పెక్టర్ మేచరాజుపల్లి గ్రామ ఉపసర్పంచ్ తాళ్ళపెల్లి వెంకన్న గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పరిధిలోని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మేచరాజుపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కోటగిరి, గుంశావలి, బీజేపీ జిల్లా నాయకులు కోటగిరి, అశోక్, గౌడ్, మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శివలాల్, తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ తండా లోనూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామం లోని రాంపూర్ తండా కు చెందిన భూక్యా సంతోష్ చెల్లలు వివాహ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, సూరిపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం రజిత సురేష్ గౌడ్, ఉప సర్పంచ్ రాజశేఖర్, పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, పూజారి సాంబయ్య గౌడ్ ,రవి, ఆకులపల్ల నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన గృహ ద్వారాజా ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న రెడ్లవాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల శ్రీనివాస్.

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నూతన గృహ ద్వారాజా ఏర్పాటు కార్యక్రమానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రెడ్లవాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల శ్రీనివాస్ , పెద్దలు మేకల వెంకట్ , నారాయణ , వార్డు సభ్యులు బెల్లం శ్రావణ్ , మాజీ ఉపసర్పంచ్ వీరభద్రం , మాజీ డైరెక్టర్ మూడిక స్వరూపయాకయ్య , గుండెబోయిన శ్యామ్ సుందర్ , బండి రమేష్ , బోయిని నరేందర్ , మేకల వెంకన్న , యాకయ్య భగత్ , శ్రీమంతుల బ్రహ్మం , విరాచారి , మేస్త్రి రవి , గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# గుర్రపు డెక్క సమస్యకు పబ్బు రాజుగౌడ్ చొరవతో పరిష్కారం

**రైతుల సమస్యను వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అధికారులతో మాట్లాడి కాల్వను శుభ్రం చేయించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్**

**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగష్టు 29:** చౌటుప్పల్ పట్టణం లక్కారం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జై కేసారం, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు పిలాయిపల్లి కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్క సమస్యపై కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ పబ్బు రాజు గౌడ్ను కలిసి తమ సమస్యను వివరించారు. కాల్వలో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోవడంతో సాగునీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని, రైతుల పంటలకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పబ్బు రాజుగౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.రైతుల సమస్యపై పబ్బు రాజుగౌడ్ వెంటనే స్పందించి, గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సంబంధిత అధికారులతో మాట్లాడి పిలాయిపల్లి కాల్వలోని గుర్రపు డెక్కను తొలగించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో కాల్వలో నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులు తొలగి రైతులకు ఉపశమనం కలిగింది.ఈ సందర్భంగా రైతులు తమ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపిన పబ్బు



రాజుగౌడ్‌కు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకువస్తే అధికారుల సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పబ్బు రాజుగౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో సెక్రటేరియట్‌కి పిలుపునిచ్చిన మాల జాతీయకార్యదర్శి ఆశోద భాస్కర్



**తొలి అక్షరం/నెల్లికుదురు ఆగస్టు 29:** నెల్లికుదురు స్థానిక కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నిన్న చలో సెక్రటేరియట్ సభకు మాలలు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ మాట్లాడుతూరోస్టర్ ద్వారా మాలలకు జరుగుతున్న అన్యాయంపై పూర్తిగా వివరించండి.ఆ గ్రామంలో ఉన్న యువకులను, విద్యార్థులను తప్పకుండ అగస్టు 31 న ఛలో సెక్రటేరియట్ కు వచ్చేలా ప్లాన్ చేయండి.స్మార్ట్ ఫోన్ ఉన్న మన ప్రతి మాల బిడ్డకు చెప్పండి వారిలో ఉన్న వాట్సప్ గ్రూపులలో, ఫేస్ బుక్ లలో ఛలో సెక్రటేరియట్ గురించి పెట్టమనండి.సోషల్ మీడియా ద్వారా బావ వ్యాప్తి జరగాలి.ఛలో సెక్రటేరియట్ కు సంబందించి ఈ పదిరిజులు రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల కమిటీలు సమయత్తం కాగలరు. పై అంశాలను తక్షణమే జాతీయ మాలమహానాడు టీమ్, కలిసి వచ్చే ప్రతి సంఘాన్ని, వ్యక్తులను కలుపుకొని వచ్చే విధంగా చూడాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ పిలుపునివ్వడం జరిగింది.

# సెప్టెంబర్ 3న గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపికకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ... డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**- పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కొరకు ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైట్ ను సందర్శించాలి**

**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు -29:** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు రెండు నెలల కాలానికి (జాయిన్ అయిన తేదీ నుండి) తాత్కాలిక ప్రాతిపదికన అందించేందుకు సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ ఒకరిని ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్‌ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్‌తో పాటు ఎంఎస్ ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. వాక్-ఇన్- ఇంటర్వ్యూ సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఖమ్మం లోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ ఖీ-2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధృవపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్-ఇన్- ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైటు https://khammam. telangana. gov.in ను సందర్శించాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పెద్దవంగరలో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**- కార్యకర్తలకు దిశ నేర్దేశం చేసిన ఎర్రబెల్లి దయన్న**



**తొలి అక్షరం/పెద్దవంగర ఆగష్టు 29:** మండలం లోని సాయి గార్డెన్ లొ జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం లొ ఎర్రబెల్లి దయన్న మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న "కాంగ్రెస్ 1000 రోజులు పాలనపై బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాల కార్యాచరణపై నాయకులతో సమావేశమై, కార్యక్రమాలను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.మండలంలోని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి గ్రామంలో కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. పార్టీ కార్యక్రమాల విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లొ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య. ప్రధానకార్యదర్శి శ్రీరామ్ సంజయ్. సీనియర్ నాయకులు సోమనార్శిహా రెడ్డి. వెంకటరమనర్సయ్య.శ్రీరామ్ సుదీర్. పటేల్ నాయక్. కనుకుంట్ల వెంకన్న. కాసాని హరీష్.సర్పంచ్ లు మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణతో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి..

**నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను**

**ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు**

**కూడా నిరంతరం పర్యవేక్షించాలి**

**రూ. 95.50 లక్షల సుడా నిధులతో**

**రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు**

**శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు -29:** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షణతో నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 42వ డివిజన్‌లో రూ. 95.50 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి వర్యులు శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో చేపట్టి, పదికాలాల పాటు మన్నికగా ఉండే విధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించాలని స్పష్టం చేశారు.అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే పనులు మరింత నాణ్యతగా పూర్తవుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. నగరంలో విశాలమైన రహదారులు, మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని మంత్రి పేర్కొన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న మంత్రి, పరిశుభ్రత వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గుతుందని అన్నారు. సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభించిన బంజరపల్లి సర్పంచ్,నెక్కొండ మండల సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్







**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో నూతన సీసీ రోడ్డుకు పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ . ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలందరికీ ఉదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు స్వాతి అనిల్, మహేశ్వరి రాజు, శ్రీనివాస్ రామచంద్రం మరి పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ తాళ్ల సతీష్ ఒర్రె బాబు,మాచర్ల భాస్కర్ విక్రమ్ గజ్జల జంపయ్య, సంపత్ ఒరేయ్ వీరన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్రంలో.. ' బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ' ఉద్యమ పుట్టుకే...

**ఒక సామాజిక విప్లవం, సామాజిక న్యాయం, రాజ్యాధికార చైతన్యం..!**

**డాక్టర్ విశారదన్ మహారాజు**

**తొలి అక్షరం/మిర్యాలగూడ ఆగస్టు29:** ప్రియమైన తెలంగాణ ప్రజలారా..! బుద్ధుడు, అశోకుడు, సంత్ రవిదాస్, సంత్ కబీర్ దాస్, శివాజీ మహారాజ్,మహాత్మ జ్యోతిరావు పూలే, సాహూ మహారాజ్, డా. అంబేద్కర్, కాన్షీరాం ల ఆశయ దీపాన్ని, వారి ఆలోచనల రథాన్ని తెలంగాణ లో వెలిగించడానికి, ముందుకు నడిపించడానికి జన్మించిందే BC, SC, ST`JAC అని పునరుద్ఘాటిస్తున్నాం. మన తెలంగాణ ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ ల, సర్వాయి పాపన్న గౌడ్ ల, పండగ సాయన్నల, కొండా లక్ష్మణ్ బాపూజీ ల, ఆత్మగౌరవ జెండాని వారి రాజ్యాధికార అజెండాని తెలంగాణలో పునర్ నిర్మించడానికే BC, SC, ST`JAC పుట్టిందని మరొక్కమారు సగర్వంగా చాటుతున్నాం. దాదాపుగా 80 ఏళ్ల నుండి... మిర్యాల గూడ అగ్రకుల నాయకుల మాయ మాటల వల్ల... మన పౌరుషం, మన కోపం, మన ప్రేమ,మన కత్తి పదును అన్నీ దారి తప్పాయి. దీనివల్ల మనకు ఎవరు శత్రువో ఎవరు మిత్రుడో గుర్తు పట్టలేక అంధకారం లోకి మన బీసీ, ఎస్సీ, ఎస్టీలు నెట్టివేయబడ్డారు. అందుకని మన శత్రువు వర్గం ఐన అగ్రకుల భూస్వామ్య, పెట్టుబడిదారులు మనకు మిత్రులుగా కనిపిస్తున్నారు. అంటే మళ్ళీ ఈసారి కూడా శత్రువు తప్పించుకున్నాడు..! ఆనాటి రైతాంగ సాయుధ పోరాటం నుండి కమ్యూనిస్టు, నక్సలైట్ ఉద్యమం, మొన్నటి తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు శత్రువర్గం అదృశ్యం అవుతూనే ఉంది. ఈ అగ్రకుల భూస్వామ్య మేధావులు ఆడిన అతిక్రూరమైన ఆటలో మన బీసీ, ఎస్సీ, ఎస్టీలు బలిపశువులయ్యారు. తద్వారా పూలే, అంబేద్కర్, కానీరాం ల సామాజిక- న్యాయ- రాజ్యాధికార పయనం, దాని పని విధానంలోకి మన ప్రజలు నడవ లేదు, విముక్తి పొందలేదు. ఈ అగ్రకుల కుట్రలకు బలైపోయిన 4 కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ లను బయటకు తీసి నడిపించడాని కై గత సంవత్సరం.. 2025 మార్చి 31 న BC, SC, ST`JAC ఆవిర్భావం జరిగింది. నాటి నుండి నేటి వరకు ఒక సంవత్సరం 5 నెలలు గా తెలంగాణ అంతటా మా భూమి రథయాత్ర రణం ద్వారా.. సామాజిక న్యాయ సమర భేరి, రాజ్యాధికార చైతన్యం, మరియు మన అణగారిన వర్గాలపై జరిగిన దాడులకు ప్రతి ఘటనగా భారీ ఉద్యమాలు, ప్రజా పోరాటాలతో... రాష్ట్రమంతటా ఒక సంచలనంగా పని జరిగింది, పేదల భూములను ప్రభుత్వమే కొల్ల గొడుతుంటే.. ఆ భూమి కోసం మహా యుద్ధమే జరిగింది, (ఖమ్మం వెలుగుమట్ల, పరిగి, వికారాబాద్ నాదరుల్ భూముల విషయంలో) ఒక్కటేమిటి ప్రజల కోసం ఈ మొత్తం గడిచిన సంవత్సరం అంతా భారీ ఉద్యమాలు నడిచాయి, కొంత మేరకు ఫలితాలు కూడా సాధించాం. ఇంత పెద్ద పనిని స్మరించుకుంటూ,




భవిష్యత్తులో సాధించాల్సిన, నిర్మించాల్సిన పోరాటాలను మాట్లాడుకోవడానికి... ఇంత గొప్ప ఉద్యమాన్ని మన మిర్యాలగూడ నియోజక వర్గంలో ఆవిర్భావం చేసుకుంటున్నామని మీకు సగర్వంగా తెలియచేస్తున్నాం.దనాడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి అగ్రకులాలు ఏకమై JAC నీ స్థాపించి రాష్ట్రాన్ని సాధించుకున్నప్పుడు..! ఇప్పుడు ..అదే తెలంగాణలో మన 90% బీసీ ఎస్సీ ఎస్టీ బలగమంతా JAC గా ఒక్కటై తెలంగాణాలో మన రాజ్యాన్ని స్థాపిద్దాం. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, ఉపాధ్యక్షులు రాసాల వినోద్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కమల్ రెడపాక డాక్టర్.రాజు,చిరుమర్రి కృష్ణయ్య, అంజయ్య, తమ్ముడబోయిన అర్జున్, , తరి ఎల్లయ్య ,నీలకంత నాయక్ , వెంకటేష్ , లక్ష్మణ్ , , మాసరి కళ్యాణ్, మల్లికార్జున్, రాము, దేవేందర్, నగేష్, శివ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు నేత అనిల్ రెడ్డిని పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు

**- దివంగత సరళా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు**



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి భద్రాచలం, ఆగస్టు 29:** భార్య మృతి పట్ల తీవ్ర విషాదంలో ఉన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం టీవీ9 రిపోర్టర్ కర్ర అనిల్ రెడ్డిని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు పరామర్శించారు. భద్రాచలంలోని అనిల్ రెడ్డి నివాసానికి శనివారం వెళ్లిన నాయకులు ఆయనను ఓదార్చి, దివంగత సరళా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సరళా రెడ్డి మృతి పట్ల మామిడి సోమయ్య తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, అనిల్ రెడ్డికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు చిర్రా శ్రీనివాస్ గౌడ్, ఎలుగోటి వెంకట్రావు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షుడు కందబోయిన నాగకృష్ణ, జి. గోపాలకృష్ణ, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సుంక మహేష్, మణుగూరు నాయకులు పొదిల సుబ్బారావు, భద్రాచలం నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు సరళా రెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేసి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనిల్ రెడ్డి కుటుం బానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో అండగా ఉంటామని తెలిపారు.

## భారతమ్మ పార్థివ దేహం పూలమాలలు వేసి నివాళు లర్పించిన మండల పెయింటర్ యూనియన్ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం రాజీవ్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ పెయింటర్ పోలిశెట్టి విజయ్ తల్లి గారైన భారతమ్మ అకాల మరణం చింతిస్తూ తోటి పెయింటర్స్ యూనియన్ నాయకులు ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, భారతమ్మ పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పెయింటర్స్ నాయకులు లైశెట్టి వినయ్, మాజీ వార్డ్ నెంబర్ పోలిశెట్టి భాను ప్రకాష్, తాటికాయల యాకయ్య కృష్ణ, కందిక శ్రీనివాస్, సింగం కరుణాకర్, పోలిశెట్టి వినయ్ అరుణ్ మోతే యాకయ్య, కందిక రాకేష్, తదితరులు భారతమ్మకు నివాళులర్పించారు.

## బాధాతప్త హృదయాలతో సీఎం సార్‌కు కన్నీటితో వేడుకుంటున్నా బాలిక



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నక్కలగుట్ట తండా గ్రామ పంచాయతీకి చెందిన 14 సంవత్సరాల గిరిజన లంబాడ బిడ్డ జాటోత్ పవిత్ర డాటర్ ఆఫ్ రాములు గత 14 సంవత్సరాలుగా తల సేమియా వ్యాధితో బాధపడుతుంది.. ఇంటికన్నె గ్రామంలోని ప్రాథమి ఉన్నత పాఠశాలలో ఏడవతరగతి అడ్మిషన్ అయినది, ఈ వ్యాధి ముదరడం తో రెండు కాళ్లు కూడా వంకర అయి నడవలేని స్థితిలో పాఠశాలకు వెళ్లకుండా ఇంటకే పరిమితమైనది వారి తల్లిదండ్రులకున్న 20 గుంటల భూమిని అమ్మి కూతురి ఆరోగ్యం కై ఖర్చు పెట్టారు. నేడు వాళ్ళ పరిస్థితి రెక్కాడితే కానీ డొక్కాడని దుర్భర దారిద్రానికి చేరువైనది కనీసం ప్రభుత్వ పెన్షన్ పొందాలంటే ఆన్లైన్లో తలసేమియాకు అవకాశం లేదు.. గల్లి నుండి కలెక్టర్ వరకు అనేకచోట్ల ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం.... ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం తల సేమియా వ్యాధిగ్రస్తులకు పింఛన్ అవకాశం కల్పించినది.... కానీ సదరన్ క్యాంపుకు వెళ్లాలంటే ఆన్లైన్ చేయించుకోవాలి ఆ అవకాశం వెబ్ సైట్ లో లేకపోవడంతో అప్లికేషన్ తేదీ దగ్గర పడడంతో దిక్కుతోచని స్థితిలో... కన్నీటిపర్వంతో ఇక నా కూతురి కి పింఛన్ రాదు.. ఆరోగ్యం కుదుటపడే అవకాశం లేదు.... చికిత్స చేయించాలన్న చేతుల చిల్లి గవ్వ లేదు అంటూ తల్లిదండ్రులు కన్నీటి పర్వంతో చివరిసారిగా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి స్పందించి పింఛన్ అవకాశం కల్పించగలరని వేడుకుంటున్నారు. అలాగే నా కూతురు ఆరోగ్య పరిస్థితి చూసి దాతలు అయిన నా కూతురైన పవిత్ర బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఐఎఫ్ఎస్సి కోడ్ టి జి ఆర్ బి నూూ5131 అకౌంట్ 73211881442 ఫోన్ పే.గూగుల్ పే నంబర్ 9515446146 కి సహాయం చేసి ఆశీర్వదించగలరని వేడుకుంటున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం ఒకరోజు నిరాహార దీక్ష



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** 15 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించకుండా 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీజేపీ పోరుబాట "ఫీజుల బకాయి బీజేపీ లడాయి" కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, బీజేవైఎం హన్మకొండ జిల్లా అధ్యక్షులు పున్నం వేణు ల ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తు కోసం, పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావు పద్మ, డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, చాడ స్వాతి, పులి సరోతం రెడ్డి, డాక్టర్ పెసర విజయ్ చందర్ రెడ్డి, రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి లాల్, సంద్ర మధు, ఓ బి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందగట్ల సత్యనారాయణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీరత్న, వేముల సదారాణి, కూతురు రాజు, నర్మెట్ట శ్రీనివాస్, ఆకుల శ్రీకాంత్, సొంటి రెడ్డి అరణ్య రెడ్డి, కొండం రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, జరీనా, గుజ్జ సత్యనారాయణ, మండలాధ్యక్షులు, డివిజన్‌అధ్యక్షులు, బీజేవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఫీజుల బకాయి - బిజెపి లడాయి

- కార్యక్రమనికి మద్దతు తెలిపిన వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్
- పెండింగ్ ఫీజులు చెల్లించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో దార్నా





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హన్మకొండ ఏకశిల పార్క్ వద్ద బీజేవైఎం హన్మకొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఫీజుల బకాయి - బీజేపీ లడాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ 2014 సం.లో పేద విద్యార్థులు ఉన్నత చదువులకోసం అప్పటి ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ స్కీమ్ ను గత 10సం. లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగింది. రాష్ట్రము లో అధికారం లోకి వచ్చే ముందు రేవంత్ రెడ్డి మీము అధికారంలోకి వస్తే పాత బకాయిలు ఇచ్చి రెగ్యులర్ గా ఫీజు లు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కాని గత 2 సం. 6 నెలలు దాటిన పాత బకాయిలు ఇవ్వకుండా గత 2సం.ల ఫీజు లు చెల్లించకుండా ఫీజు రియంబర్స్మెంట్ స్కీంను నిర్వీర్యం చేయాలని ఈ ప్రభుత్వము చూస్తున్నది. గత 4సం.ల ఫీజు బకాయి లు దాదాపు 11 వేల కోట్లు పెండింగ్ లో ఉండడం వలన దాదాపు 60 లక్షల పేద విద్యార్థులు, అలాగే అనేక ప్రవైట్ కళాశాలలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. గత 4 సంవత్సరాలు పెండింగ్ లో ఉన్న 11 వేల కోట్ల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో ఫీజులు రాకుండా ఇబ్బంది పడుతున్న రాష్ట్రంలోని 60 లక్షల మంది విద్యార్థుల ఆగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురికాక తప్పదని అన్నారు. స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బాధిత విద్యార్థులు, యువత జన్ జి తరహాలో ఉద్యమించాలని విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు.

## త్రినిటీ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**- క్రీడలతో శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి కెవిబి కృష్ణారావు**



**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 29:** చౌటుప్పల్ పట్టణంలోని స్థానిక త్రినిటీ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ ఉజ్జిని మంజులలు భారత హాకీ మాంత్రికుడు, దిగ్గజ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ కెవిబి కృష్ణారావు మాట్లాడుతూ.. భారత క్రీడా రంగంలో మేజర్ ధ్యాన్ చంద్ అందించిన సేవలు, ఆయన సాధించిన ఘనతలు, క్రీడా స్ఫూర్తిని విద్యార్థులకు వివరించారు. క్రీడలు విద్యార్థుల జీవితంలో ఎంతో ముఖ్యమైనవని, ఆటల్లో పాల్గొనడం ద్వారా శారీరకంగా దృఢంగా ఉండటంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో ఆసక్తిగా పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. **లంగిడి రాష్ట్రస్థాయి పోటీల్లో త్రినిటీ విద్యార్థుల ప్రతిభ** ఇదిలా ఉండగా, ఈ నెల 22న హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని పయనీర్ స్కూల్‌లో తెలంగాణ లంగిడి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి లంగిడి క్రీడా పోటీల్లో త్రినిటీ పాఠశాల విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. బాలికల విభాగంలో ఎస్. శ్రీనిత, బాలుర విభాగంలో ఎం. నిఖిల్ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. త్వరలో కేరళలో నిర్వహించనున్న జాతీయస్థాయి లంగిడి క్రీడా పోటీల్లో వీరు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు జాతీయస్థాయిలోనూ రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నీ పిలుపే తెలుగుకు గెలుపు..!

**- క్రాంతి హై స్కూల్‌లో తెలుగు భాష పితామహుడు గిడుగు జయంతి**

**- క్రాంతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 29 :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి ఉన్నత పాఠశాల తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి రాసిన తెలుగు భాష ఆయన గుండె ఘోష..అమ్మ గర్భాలయంలోనవమాసాల మాతృభాష కోర్సును పూర్తిచేసి బయటికొచ్చాకరివర్సులో ఆ అమ్మకే అమ్మభాష నేర్పిన నిఖార్సు తెలుగోడు..నీ భాష నీ గుండెని తట్టాలన్నా..అక్కడి భావాలను వెతికిపట్టాలన్నా గ్రాంధికం నీ మాధ్యమం..వ్యవహారికమే నీ ఉద్యమం..అన్న గిడుగు.. నీ భాషా సంస్కృతికి గొడుగు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





## తూర్పు తండాలో స్మార్ట్ రేషన్ కార్డులో పంపిణీ



**తొలి అక్షరం/దంతాలపల్లి ఆగస్టు 29:** దంతాలపల్లి మండలంలో తూర్పు తండాలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులపంపిణీ కార్యక్రమాన్ని శనివారం సర్పంచ్ పొట్య నాయక్ అధ్వరంలో నిర్వహించారు ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు నూతన కార్డుల ద్వారా ప్రజలకు రేషన్ సేవలు మరింత సుల భంగా పారదర్శకంగా అందుబాటులోకి రానున్నయని తెలిపారు


## రావిచెట్టుకి రాకీ కట్టిన ఉపాధ్యాయ బృందం



**తొలిఅక్షరం/నెల్లికుదురు ఆగస్టు 29:** నెల్లికుదురు మండలం స్థానిక కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బృందం పాఠశాలలో ఉన్న రావి చెట్టుకు రాఖీ కట్టి పాఠశాలకి రావి చెట్టుకి ఉన్న అనుబంధం అన్నాచెల్లెళ్ల అనుబంధంతో ఆ చెట్టుకు రాఖీ కట్టి మానవత్వాన్ని ఉపాధ్యాయ బృందం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాందాస్ జడ్పీఎస్ ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ఫా ఫిట్‌నెస్‌కు గర్వకారణం.. దుర్గ ప్రసాద్‌కు జాతీయ స్థాయిలో 4వ స్థానం

- తొలి జాతీయ పోటీలోనే దుర్గ ప్రసాద్ అదరగొట్టాడు
- ICN ఇండియా బాడీబిల్డింగ్‌లో దుర్గ ప్రసాద్‌కు 4వ స్థానం







**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు29:** ఆల్ఫా ఫిట్‌నెస్‌కు చెందిన అథ్లెట్ దుర్గ ప్రసాద్ తన తొలి నేషనల్ లెవెల్ బాడీబిల్డింగ్ కాంపిటీషన్‌లోనే అద్భుత ప్రతిభ కనబరిచి 4వ స్థానం సాధించాడు. ICN ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో పాల్గొని తన సత్తా చాటాడు. తొలిసారిగా జాతీయ స్థాయి వేదికపై పోటీ పడినప్పటికీ, కఠినమైన శిక్షణ, క్రమశిక్షణ, అంకితభావంతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. దుర్గ ప్రసాద్ సాధించిన విజయం వెనుక నిరంతర సాధన, కఠినమైన వ్యాయామం, ఆహార నియమాల పాటింపు, పట్టుదల ఉన్నాయని ఆల్ఫా ఫిట్‌నెస్ నిర్వాహకులు మహేష్, ఉదయ్ తెలిపారు. తొలి నేషనల్ లెవెల్ పోటీలోనే 4వ స్థానం సాధించడం గర్వకారణమన్నారు. దుర్గ ప్రసాద్ విజయంతో ఆల్ఫా ఫిట్‌నెస్‌కు ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. క్రీడాకారులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని దుర్గ ప్రసాద్ నిరూపించాడన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. దుర్గ ప్రసాద్ సాధించిన విజయంపై ఆల్ఫా ఫిట్‌నెస్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి








**హనుమకొండను స్పోర్ట్స్ హబ్‌గా**

**తీర్చిదిద్దే దిశగా అడుగులు**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే**

**నాయిని రాజేందర్ రెడ్డి**

**క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల కల్పనకు చర్యలు**

**జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయి**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండలో ఘనంగా బ్యాడ్మింటన్ స్టేడియం,స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవం జరిగింది.విద్య,వైద్యంతో పాటు క్రీడారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,హనుమకొండలో క్రీడా మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసి ఈ ప్రాంతాన్ని ప్రధాన క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.హనుమకొండ లో అభివృద్ధి చేసిన స్విమ్మింగ్ పూల్‌ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయ్ తదితరులతో,జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో పునర్నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న బ్యాడ్మింటన్ స్టేడియంను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ హనుమకొండ జేఎన్ఐఎస్ ప్రెసిడెంట్ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సభాధ్యక్షత వహించగా ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని అన్నారు.గత రెండున్నరేళ్లలో వరంగల్,హనుమకొండ జిల్లాల్లో అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.జేఎన్ఎస్ లో కల్పించిన క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు సూచించారు.క్రీడాకారులకు అవసరమైన మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.స్పోర్ట్స్ స్కూల్‌కు సొంత భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,త్వరలోనే ఏర్పాటుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.వరంగల్ క్రీడాకారులకు పుట్టినిల్లుగా గుర్తింపు పొందిందని ఈ ప్రాంతానికి చెందిన అనేక మంది క్రీడాకారులు గతంలో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు.ప్రస్తుత తరం క్రీడాకారులు కూడా క్రమశిక్షణ,పట్టుదలతో శిక్షణ పొంది ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.క్రీడల్లో సాధించే ప్రతి విజయం వ్యక్తిగత విజయంతో పాటు కుటుంబానికి,ఊరికి,జిల్లాకు,రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తుందని పేర్కొన్నారు.క్రీడాకారులు తమ ప్రతిభతో హనుమకొండ జిల్లా పేరును జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన రోజే మాకు నిజమైన బహుమతి అని అన్నారు.హనుమకొండలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి,స్పోర్ట్స్ స్కూల్‌కు సొంత భవన నిర్మాణం వంటి చర్యలుభవిష్యత్తులో మరింత మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు దోహదపడనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ...క్రీడాకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.జేఎన్ఎస్‌లో ఇండోర్ స్టేడియం,స్విమ్మింగ్ పూల్ లలో క్రీడా వసతులను మెరుగైన ప్రమాణాలతో అభివృద్ధి చేశామని తెలిపారు.క్రీడాకారులు ఈ సదుపాయాలను తమ సొంత ఆస్తిగా భావించి సద్వినియోగం చేసుకోవడంతో పాటు వాటి పరిరక్షణకు కూడా సహకరించాలని సూచించారు.స్పోర్ట్స్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.స్పోర్ట్స్ స్కూల్‌కు ప్రత్యేక భవనం నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిక అందజేశామని,ఈ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు జిల్లా,రాష్ట్ర స్థాయిలకే పరిమితం కాకుండా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని కలెక్టర్ ఆకాంక్షించారు.యువ క్రీడాకారులకు అవసరమైన శిక్షణ,వసతులు అందించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.హనుమకొండ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కొత్త ప్రశాంత్ మాట్లాడుతూ...దాదాపు కోటిన్నర రూపాయలతో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం,స్విమ్మింగ్ పూల్ పునర్నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు.ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే,కలెక్టర్,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.అంతర్జాతీయ ప్రమాణముతో నిర్మించిన వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.స్విమ్మింగ్ పూల్ ప్రారంభించిన అనంతరం స్పోర్ట్స్,స్విమ్మింగ్ అకాడమీ క్రీడాకారులు స్విమ్మింగ్ చేయగా ఎంపీ,ఎమ్మెల్యే కలెక్టర్ పరిశీలించారు.బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,ఏసిపి జితేందర్ రెడ్డి,బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బ్యాడ్మింటన్ ఆడారు.బ్యాడ్మింటన్ వెటరన్ క్రీడాకారులు రమణయ్య,కైలాసం లను ఎమ్మెల్యే కలెక్టర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. జూడో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కైలాస్ యాదవ్,ఆఫీసర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్,ఏసీపీ జితేందర్,బ్యాడ్మింటన్ అసోసియేషన్ హనుమకొండ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఉన్న యాదవులను ఏకం చేస్తాం

**● సెప్టెంబర్ 4న వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ● పార్టీలకు అతీతంగా ఉత్సవాలు ● హనుమకొండ కాళోజీ కళాక్షేత్రం వేదికగా ఆధ్యాత్మిక,సాంస్కృతిక సంబరాలు ● యాదవ సంస్కృతీ,సంప్రదాయాలు తెలిపేలా కార్యక్రమాలు ● యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్,కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ వెల్లడి ● గొల్ల,కురుమల సమక్షంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ**






**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** సెప్టెంబర్ 4న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్,కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ వెల్లడించారు.పార్టీలకు అతీతంగా ప్రముఖులు తరలిరానున్నారని,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హనుమకొండ రాంనగర్ లోని బీసీ భవన్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను గొల్ల,కురుమలతో కలిసి సుందర్ రాజ్ యాదవ్ శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏటా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని,ఈసారి కూడా అత్యంత వైభంగా ఉత్సవాలు జరుపుతామన్నారు.ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా శ్రీకృష్ణుని భజనలు జరుగుతున్నాయని,భగవద్గీత ప్రపంచానికే మార్గదర్శిగా మారిందని గుర్తు చేశారు.సెప్టెంబర్ 4న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా యాదవుల సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాలకు హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి,రాజ్యసభ సభ్యుడు,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,ఇతర ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలు పార్టీలకు అతీతంగా హాజరవుతారన్నారు.ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 4న మధ్యాహ్నం రెండు గంటలకు రాంనగర్ లోని బీసీ భవన్ నుంచి కాళోజీ కళాక్షేత్రం వరకు రథయాత్ర జరుగుతుందని,అనంతరం పవిత్రమైన గోపూజ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.ఆ తరువాత శ్రీకృష్ణ భగవానుడికి తొట్లు ఊపే కార్యక్రమం ఉంటుందని,యాదవ సంస్కృతికి అద్దం పట్టేలా సంబరాలు జరుగుతాయన్నారు.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే కళాకారులతో ఆటాపాట,ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న యాదవులను ఏకం చేసి రాబోయే రోజుల్లో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని సుందర్ రాజ్ యాదవ్ వివరించారు.పార్టీలు,కుల,మతాలకు అతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,జక్కుల శ్రీనివాస్ యాదవ్,తోట్ల రాజు యాదవ్,యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రవీంద్ర కుమార్ యాదవ్,ఉపాధ్యక్షుడు కత్తుల సహదేవ్ యాదవ్,కార్యదర్శి తుత్తురు రవీందర్ యాదవ్,కోశాధికారి చిన్నాల రవీందర్ యాదవ్,అఖిలభారత యాదవ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొల్లెబోయిన కిషోర్ యాదవ్,అఖిలభారత యాదవ మహాసభ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ముగలా కుమార్ యాదవ్,యాదవ మహిళ నాయకురాలు లలిత యాదవ్,బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ నాయకుడు బుట్టి శ్యామ్ యాదవ్, కనకరాజు యాదవ్,ఇదుల మల్లయ్య యాదవ్ దూడయ్య యాదవ్, చెన్నమల్లు యాదవ్,పెద్దబోయిన నాగరాజు,ప్రమోద్ యాదవ్, యుగేశీధర్ యాదవ్ వంశీ యాదవ్,కోటి యాదవ్,కందుల జీవన్ యాదవ్,రమేష్ యాదవ్,హరిప్రసాద్ యాదవ్,రాణా యాదవ్,పోతరబోయిన రాజయ్య,యశ్వంత్ యాదవ్,నన్నెబోయిన రాజ్ యాదవ్,వేల్పుల సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపురం సోమయ్య హఠాత్ మరణం దళిత జాతికి తీరని లోటు



**పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మంగళపల్లి శ్రీనివాస్**

**కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్పు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 29:** నెల్లికుదురు మండలం కాచికల్ గ్రామ మాజీ సర్పంచ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గణపురం సోమయ్య (60) ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతి దళిత సమాజానికి తీరని లోటని బిఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా నాయకుడు, తొర్రూరు మండలం మాజీ జడ్పీటీసీ, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఆయన, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సోమయ్య దళిత, ప్రజా సంఘాల్లో తనదైన శైలిలో సేవలందించారని గుర్తుచేసుకున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారని కొనియాడారు. పేద ప్రజల, దళితుల భూ సమస్యలపై పోరాడేందుకు భూపోరాట సంఘాన్ని ఏర్పాటు చేసి, నిరుపేదలకు అండగా నిలిచారని తెలిపారు.ఈ నివాళిలో తొర్రూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్ నకరికంటి కొమురయ్య, మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వేల్పూరి పూర్ణరామచందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు వేల్పుల వెంకన్న మాదిగ, ఎంఎస్ రాష్ట్ర నాయకుడు రాయిశెట్టి ఉపేందర్, పంచాయతీరాజ్ మినీస్టీరియల్ ఉద్యోగ సంఘాల నాయకుడు వేల్పూరి వినయ్ కుమార్, అంబేద్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకులు, బంధుమిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెరిటేజ్ వాలి పాఠశాలలో అవగాహన సదస్సు

**విద్యార్థి దశ నుంచే శాస్త్రవేత్తలుగా ఎదగాలని నిఖిల్ మద్దూరి పిలుపు**

**బీసీ సేన షాద్ నగర్ ఇంచార్జ్ ప్యా ట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**






**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు29:** విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంచుకుని, భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాలని విక్రమ్-1 నావిగేషన్ సైంటిస్ట్ నిఖిల్ మద్దూరి సూచించారు. బీసీ సేన షాద్‌నగర్ ఇంచార్జ్ ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాలి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిఖిల్ మద్దూరి హాజరై విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంగా నిఖిల్ మద్దూరి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని గుర్తించి, నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. లక్ష్యాన్ని చేరుకునేందుకు కచ్చితమైన ప్రణాళిక రూపొందించుకుని, నిరంతరం కృషి చేయాలని అన్నారు. చదువుతో పాటు కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తిని పెంచుకోవాలని, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న నూతన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.తాను ఏరోస్పేస్ రంగంలో కొనసాగుతున్న ప్రస్థానం, రాకెట్ నావిగేషన్‌కు సంబంధించిన అంశాలు, అంతరిక్ష రంగంలో ఉన్న అవకాశాలపై విద్యార్థులకు నిఖిల్ అవగాహన కల్పించారు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర అభ్యాసంతో విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవచ్చని పేర్కొన్నారు.విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు.. భవిష్యత్‌లో దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో ఈ అవగాహన సదస్సును నిర్వహించినట్లు బీసీ సేన షాద్‌నగర్ ఇంచార్జ్ ప్యాట జయ శ్రీకాంత్ తెలిపారు. హెరిటేజ్ వాలి ప్రిన్సిపల్ ప్రదీప్, పి ,మిస్ట్రీ, ఉపాధ్యాయులు సిబ్బంది,సైంటిస్ట్ మద్దూరి నిఖిల్ ,హాజిపల్లి మాజీ సర్పంచ్ సింగారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో వైభవంగా నల్లపోచమ్మ బోనాల మహోత్సవం

### ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరైన చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్





**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా: పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామస్తులు, ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్ స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.తమ సొంత గ్రామానికి చెందిన ఆడబిడ్డ చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికై ప్రజా బాధ్యతలు నిర్వహిస్తుండటంపై పోచంపల్లి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పావని రమేష్ గౌడ్‌కు గ్రామస్తులు ఘనస్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. "మన పోచంపల్లి గ్రామంలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలకు నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించి, అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందే అవకాశం కల్పించిన గ్రామస్తులకు, ఉత్సవ నిర్వాహకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. సొంత ఊరి ప్రజల ప్రేమాభిమానాలను పొందడం నాకు ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని కలిగించింది. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ నిర్వాహకులు, మహిళలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొని బోనాల మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# షాద్‌నగర్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం

- వ్యావహారిక భాషా ఉద్యమ స్ఫూర్తిని చాటిన విద్యార్థులు
- సంక్లిష్టత నుంచి సరళత వైపు తెలుగు భాష ప్రయాణం
- తెలుగు వెలుగు.. మన సంస్కృతికి వెలుగు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 29:** వ్యావహారిక భాషా ఉద్యమకర్త గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష గొప్పదనాన్ని చాటుతూ బి.కాం ప్రథమ సంవత్సరం విద్యార్థినులు శ్రావణి, స్వర్ణ, వైష్ణవి పాటలు ఆలపించారు. గీతాంజలి, హరి గిడుగు రామమూర్తి పంతులు చేపట్టిన వ్యావహారిక భాషా ఉద్యమ చరిత్రను వివరించారు.తెలుగు భాష తేనెవలె తియ్యనిదని, జాబిల్లివలె చల్లనిదని అధ్యాపకురాలు కృష్ణవేణి తన కవిత ద్వారా వివరించారు. గిడుగు రామమూర్తి సవర భాషకు వ్యాకరణం రచించారని, వ్యావహారిక భాషా ఉద్యమానికి గురజాడ అప్పారావు సహకరించారని డా. పి. సత్యనారాయణ తెలిపారు.తెలుగు భాష సంక్లిష్టత నుంచి సరళత వైపు పరిణామం చెంది సామాన్యులకు మరింత చేరువైందని వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా. ఎల్. కమల మాట్లాడుతూ వ్యావహారిక భాష అవసరాన్ని వివరించారు. ఆమె అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డా. ఎస్. రవి ప్రసాద్ అనుసంధానకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

- రాఖీలు కట్టుకుని సోదరభావం చాటుకున్న విద్యార్థులు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు29:** షాద్‌నగర్ భాగ్యనగర్ కాలనీలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థినులు తమ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి సోదరభావం, ప్రేమానురాగాలను చాటుకున్నారు. పండుగ వాతావరణంలో విద్యార్థులు ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ రక్షాబంధన్ లేదా రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అన్నారు. కొన్ని ప్రాంతాల్లో దీనిని శ్రావణ పౌర్ణమిగా కూడా పిలుస్తారని తెలిపారు. రాఖీ అంటే రక్షణ బంధమని, సోదరి తన సోదరుడు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ రాఖీ కడుతుందని పేర్కొన్నారు. సోదరుడు కూడా తన సోదరి పట్ల ప్రేమ, రక్షణ, బాధ్యతను కలిగి ఉండాలనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని వివరించారు. విద్యార్థులు పండుగ విశిష్టతను తెలుసుకుంటూ సోదరభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ ఎన్నికల్లో ఘన విజయం.. జి. మన్నధ్ కుమార్‌కు అభినందనల వెల్లువ

- సమర్థ నాయకత్వానికి.. సేవా దృక్పథానికి దక్కిన ప్రజా తీర్పు
- జి. మన్నధ్ కుమార్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా




**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగస్టు 29:** పోలీస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్నధ్ కుమార్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. విధి నిర్వహణలో నిబద్ధతతో పాటు సమర్థ నాయకత్వం, సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న మన్నధ్ కుమార్ పోలీస్ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పోలీస్ శాఖలో సమర్థవంతమైన సేవలు అందిస్తూ, సమస్యలను పరిష్కరించడంలో, ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన ముద్ర వేసుకున్న మన్నధ్ కుమార్‌కు ఈ విజయం మరింత బాధ్యతను పెంచిందని పలువురు పేర్కొన్నారు."పోలీస్ సంక్షేమం, సమర్థ నాయకత్వం, అంతర్గత భద్రత, ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న మీకు ఈ విజయం దక్కడం అభినందనీయం. మీ నాయకత్వంలో పోలీస్ సిబ్బందికి మరింత మేలు చేకూరాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందాలని కోరుకుంటున్నాం" అంటూ శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ ఎన్నికల్లో విజయం సాధించిన జి. మన్నధ్ కుమార్‌కు సహచర పోలీసు సిబ్బంది, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.


# బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**తొలి అక్షరం/కర్నూలు ఆగస్టు 29:-** బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని,గృహనిర్మాణం,విద్యా రుణాలు, ఎంఎస్ఎంఈ,వ్యవసాయ మౌలిక వసతులు,వ్యవసాయ అనుబంధ రంగాల్లో రుణాల లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి బ్యాంకు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రుణాల విషయంలో బ్యాంకులు మరింత చొరవ చూపాలన్నారు.అర్హులైన విద్యార్థులకు సకాలంలో రుణాలు అందించాలని కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ రంగంలో సాధన కేవలం 12.45 శాతం మాత్రమే ఉండడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పెండింగ్‌లో ఉన్న రుణ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి లక్ష్యాలను మెరుగుపరచాలన్నారు. వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన రంగంలో కూడా రుణాల పురోగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ పేర్కొంటూ, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రుణాల మంజూరును వేగవంతం చేయాలన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాల్లో లోన్లకు సంబంధించి అధిక లక్ష్యాలు ఉన్నప్పటికీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 49 శాతం లక్ష్యాలను సాధించారని, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంకులు లక్ష్య సాధనలో మరింత చొరవ చూపి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో వచ్చే త్రైమాసికంలో మెరుగైన పురోగతి సాధించాలన్నారు.జిల్లా ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనలో ఎంఎస్ఎంఈ రంగం కీలక పాత్ర పోషిస్తుందని, అందువల్ల జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రుణాల పంపిణీలో బ్యాంకులు మరింత చురుకుగా వ్యవహరించి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఎంఎస్ఎంఈ రుణాల లక్ష్య సాధనలో మెరుగైన పనితీరు కనబరుస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇతర బ్యాంకులు కూడా ఎస్‌బీఐ అనుసరిస్తున్న విధానాలు, కార్యాచరణ ప్రణాళికలను అధ్యయనం చేసి లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎంఎస్ఎంఈ రుణాల లక్ష్య సాధనలో కేవలం 11 శాతం ప్రగతిలో ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సెప్టెంబర్ చివరి నాటికి కనీసం 50 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. రైతులు గత కొంతకాలంగా సాగునీటి సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి పశుపోషణ మంచి ప్రత్యామ్నాయ జీవనోపాధిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన రైతులు, లబ్ధిదారులకు పశు పోషణ యూనిట్ల కోసం ఎక్కువ సంఖ్యలో రుణాలు మంజూరు చేసి రైతులకు అండగా నిలవాలన్నారు.. పశుసంవర్ధక యూనిట్లకు బీమా ఎంతో ముఖ్యమని, ప్రతి యూనిట్‌కు బీమా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ రవీంద్రబాబు, కర్నూలు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.మోహన్, నాబార్డ్ డిడియం ఎం.సుబ్బారెడ్డి, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, కెనరా బ్యాంక్ ఆర్సిటి డైరెక్టర్ పుష్ప కుమార్, కేడిసిసి బ్యాంక్ సీఈఓ రామాంజ నేయులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, కర్నూలు అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సబిహ పర్వీన్, పరిశ్రమల శాఖ అధికారి సంజీవ రాజు , డిఆర్డిఏ పిడి శ్రీధర్, మెప్మా పిడి శ్రీనివాసులు, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# వనపర్తి కౌన్సిలర్‌కు షాద్‌నగర్ కౌన్సిలర్ సత్కారం

- ప్రజాసేవకు గుర్తింపుగా కోట్ల శిరీష రవి సన్మానం
- 18వ వార్డు కౌన్సిలర్ సంతోషి భాయి చందూలాల్




**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు29:** వనపర్తి పట్టణంలోని 28వ వార్డు వెంగళరావు కాలనీ కౌన్సిలర్ కోట్ల శిరీష రవిని షాద్‌నగర్ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ సంతోషి భాయి చందూలాల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం ముఖ్యమని పేర్కొన్నారు.కోట్ల శిరీష రవి ప్రజలతో సన్నిహితంగా ఉంటూ 28వ వార్డు అభివృద్ధికి కృషి చేయాలని సంతోషి భాయి చందూలాల్ ఆకాంక్షించారు. వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కోట్ల శిరీష రవికి శుభాకాంక్షలు తెలిపారు.




# ప్యారడైజ్ నుంచి యెష నాగుల కట్టమీద పాట విడుదల

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను అందించారు. ఈ చిత్రం నుంచి రెండో సింగిల్‌గా మోస్ట్ పాపులర్ ఫోక్ సాంగ్ అయిన 'యెష నాగుల కట్ట మీద' పాటను డిజిటల్ వేదికగా విడుదల చేశారు. తెలంగాణ నేటివిటీని ప్రతిబింబించేలా సాగే ఈ జానపద గీతాన్ని సినిమాలో మరింత మాస్ వైబ్‌తో రీమిక్స్ వెర్షన్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే సోషల్ మీడియాలోనూ, ప్రజల నోళ్లలోనూ నానుతున్న ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన రాకింగ్ మాస్ బీట్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. 'దసరా' బ్లాక్‌బస్టర్ తర్వాత నానితో పాటు తెరపై ఈ పాటకు రాబోయే మాస్ స్టెప్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చుతున్నాయి. ఈ క్యాచీ సాంగ్‌కు కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, జంగి రెడ్డి మరియు సింగర్ ప్రభ తమ శక్తివంతమైన గాత్రంతో ప్రాణం పోశారు. ఎస్.ఎల్.వి. సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఇరుముడి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమ్‌కు రెడీ




మాస్ మహారాజా రవితేజ హీరోగా, ప్రతిభావంతుడైన దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన హార్ట్ టచింగ్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇరుముడి' . ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యున్నత ప్రమాణాలతో నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి రోజు నుంచే అద్భుతమైన పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. రవితేజ కెరీర్‌లోనే ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిన 'ఇరుముడి', భావోద్వేగాలతో కూడిన కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తూ ఘన విజయంతో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. పాన్-ఇండియా స్థాయిలో విడుదలైన యశ్ 'టాక్సిక్' వంటి భారీ బ్జడెట్ చిత్రం బరిలోకి దిగినప్పటికీ, 'ఇరుముడి' క్రేజ్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. ఆ పోటీని సైతం తట్టుకుని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ హౌస్‌ఫుల్ బోర్డులతో స్టాం÷-రగ్ కలెక్షన్లను రాబడుతోంది. రవితేజ మార్క్ ఎనర్జీతో పాటు త్రినాథ్ పాత్రలో ఆయన పండించిన ఎమోషన్స్, శివ నిర్వాణ టేకింగ్, జీవీ ప్రకాశ్ సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి. థియేటర్లలో ఇంకా కలెక్షన్ల సునామీ కొనసాగుతున్న తరుణంలోనే, ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించిన ఆసక్తికరమైన సమాచారం బయటకు వచ్చింది. ÷ాజా సమాచారం ప్రకారం, ప్రముఖ దిగ్గజ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ చిత్ర డిజిటల్ రైట్స్‌ను భారీ ఫ్యాన్సీ ధరకు దక్కించుకుంది. థియేట్రికల్ రన్ ముగిసే సమయానికి, అంటే సెప్టెంబర్ 18 నుంచి 'ఇరుముడి' చిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన నాలుగు వారాల విండో తర్వాత తెలుగుతో పాటు ఇతర ప్రధాన భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది.

--------------




# నాగార్జున వందో సినిమా

## కింగ్ 100 గ్లింప్స్ విడుదల

అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున కెరీర్‌లోని ప్రతిష్టాత్మక 100వ సినిమా సందడి మొదలైంది. 'కింగ్ 100'గా ప్రచారంలో ఉన్న ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌ని గ్లింప్స్ ద్వారా రివీల్ చేశారు. సినిమా టైటిల్‌ని 'కింగ్ 100' అని పెట్టడం గమనార్హం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని ఫ్యామిలీ నిర్మాణంలో తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. నేడు నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో నాగార్జునని పరిచయం చేశారు. గ్లింప్స్ చూస్తుంటే డబ్బు లేని ఓ పేదవాడు కసిగా ఎదిగి, మోసాలు చేస్తూ బాగా సంపాదించి కింగ్ స్థాయికి ఎలా ఎదిగాడు అనేది చిత్రంలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించనున్నట్టు అర్థమవుతుంది. మరోవైపు చిత్రంలో ఫాదర్ ఎమోషన్ కూడా ఉండబోతుంది అని, నాగార్జున ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో యంగ్ వర్షన్ లో కూడా కనిపించబోతున్నట్టు అర్థమవుతుంది. చిన్న గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిని రేపుతోంది. కేవలం కొద్ది సెకన్ల వీడియోతోనే చిత్రంపై భారీ హైప్‌ను క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అంశం టబు ఎంట్రీ. గతంలో నాగార్జున, టబు కలిసి నటించిన 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో టబు పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ఆమె కనిపించనున్నారని సమాచారం. దీంతో నాగ్-టబు కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'నితమ్ ఒరు వానమ్' చిత్రంతో దర్శకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తీక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలకు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ నాగార్జున 100వ సినిమాను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, దర్శకుడు ఈసారి ఫీల్‌గుడ్ కథకు భిన్నంగా మిస్టరీ, యాక్షన్ అంశాలతో కూడిన కథను ఎంచుకున్నట్లు అంచనా వేస్తున్నారు.

# మహేంద్రగిరి వారాహి ట్రైలర్ విడుదల




టాలీవుడ్ నటుడు సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి' ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను శుక్రవారం చిత్రబృందం విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ డైరెక్టర్ వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరిలో కొలువుదీరిన గ్రామదేవత 'వారాహి మాత' నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. మహేంద్రగిరి రాజకుటుంబానికి చెందిన వారు గత 150 ఏళ్లుగా అనుమానాస్పద స్థితిలో వరుసగా మరణిస్తుండటం, ఇదంతా అమ్మవారి శాపం వల్లే జరుగుతోందనే నమ్మకం చుట్టూ ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఆ రహస్యాన్ని ఛేదించేందుకు హీరో సాహసించే తీరు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వారాహి మాతగా నటి ఐశ్వర్య రాజేష్ అలరించనుండగా, 'స్టార్ బాయ్' సిద్ధు జొన్నలగడ్డ ఒక కీలక పాత్రలో ట్రైలర్‌లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇచ్చి అంచనాలను అమాంతం పెంచేశారు. వీరితో పాటు మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, రాజీవ్ కనకాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వారాహికి ఎదురెళ్లి ఈ శాపాన్ని తప్పిస్తాను' అంటున్నారు సుమంత్. మహేంద్రగిరి రాజ వంశస్థులకు వారాహి అమ్మవారి శాపం ఎలా తగిలింది? అందుకు కారణం ఏంటి? మరి అన్నట్లుగానే ఆ శాపం ఏంటో కథానాయకుడు కనుగొన్నాడా? శాప విమోచనకు ఏం చేశాడు? అన్నది తెలియాలంటే 'మహేంద్రగిరి వారాహి' చూడాల్సిందే. సుమంత్ హీరోగా దర్శకుడు సంతోశ్ జాగర్లపూడి తెరకెక్కించిన సోషియో ఫాంటసీ చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మాళవికా నాయర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీ సెప్టెంబరు 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ట్రైలర్ విడుదలైంది. ఆద్యంతం థ్రిల్ పంచేలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.

# బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్



ప్రస్తుతం సమంత తల్లికాబోతున్న ఆనందంలో ఉన్నారు. ఒకవైపు బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్.. మరోవైపు వ్యాయామం చేస్తూ అభిమానులతో ఫొటోలు పంచుకుంటున్నారు. తాజాగా ఇన్‌స్టా వేదికగా ఫ్యాన్స్‌తో ముచ్చటించారు. కొందరు తల్లులు ఆమెకు సలహాలు ఇవ్వగా.. మరికొందరు ఆమెతో వారి అనుభవాలు పంచుకున్నారు. బేబీ కోసం కావాల్సిన వస్తువులన్నీ కొన్నాను. వాటిని చూస్తుంటే కాస్త కంగారుగా ఉంది. అందుకే ప్రస్తుతానికి వాటిని ప్యాక్ చేసి ఆ బ్యాగ్‌ను ఒక లాప్‌టాప్ స్టాండ్‌గా వాడుతున్నానన్నారు. ప్రెగ్నెన్సీతో ఉన్నప్పటి నుంచి నాకు కలలు వస్తున్నాయి. మీకు కూడా వస్తున్నాయా అంటూ ప్రశ్నలు వేస్తున్నారు. నిజంగానే.. ఈ విచిత్రమైన కలల గోల ఏంటో అర్థం కావట్లేదు.

మరోవైపు11 కేజీలు పెరిగాననన్నారు. కొత్తగా తల్లి అయిన తర్వాత చాలా మార్పులు వస్తాయట.

నేను ఆ క్షణాల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. పుట్టినవారికి పాలు పట్టడం, జోలపాడి నిద్రపోయేలా చేయడం.. ఈ పనులు ఫుల్ టైమ్ జాబ్‌లా మారిపోతాయి. అది చాలా అందమైన, గొప్ప అనుభూతి. జీవితాన్ని మార్చే అనుభవం. మాతృత్వం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. మాతృత్వం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఇప్పటి వరకు తెలియదు. నేను ఊహించలేదు కూడా. మంచి విషయాన్ని తెలిపారు. ధన్యవాదాలు అంటున్నారు. పుట్టబోయే బిడ్డకు ఏం పేరు పెడతారంటే ..ఓ పేరును ఎంచుకోవడం చాలా కష్టం.. దీనికి మీ అందరి సహాయం కావాలి. స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చేదాక చాలా టెన్షన్‌గా ఉంటుంది. అయితే ఈ కొత్త దశను పూర్తిగా ఆస్వాదిస్తున్నానని సమంత ఆనందంగా చెప్పారు.



# టాక్సిక్ భారీ షాక్!

**'ధురంధర్ 2', 'పుష్ప 2' కంటే వెనుకబడిన 'టాక్సిక్'**



యశ్ నటించిన భారీ బడ్జెట్ గ్యాంగ్‌స్టర్ చిత్రం 'టాక్సిక్' బాక్సాఫీస్ వద్ద రెండో రోజు భారీగా వెనకడుగు వేసింది. తొలి రోజు రూ.100 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకెళ్లిన ఈ సినిమా.. రెండో రోజు మాత్రం గణనీయంగా తగ్గింది. 'ధురంధర్ 2', 'పుష్ప 2', 'కేజీఎఫ్ 2' వంటి భారీ చిత్రాల రెండో రోజు వసూళ్ల స్థాయిని అందుకోలేకపోయింది.

ఆగస్టు 26న విడుదలైన 'టాక్సిక్' తొలి రోజు దేశీయంగా రూ.101.10 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. రెండో రోజు రూ.36.40 కోట్లకే పరిమితమైంది. తొలి రెండు రోజుల్లో దేశీయంగా రూ.137.50 కోట్ల నెట్, రూ.164.50 కోట్ల గ్రాస్ వసూలు చేసింది.విదేశాల్లో రెండో రోజు రూ.10 కోట్లు రాబట్టింది. దీంతో ఓవర్సీస్ గ్రాస్ రూ.26.25 కోట్లకు చేరింది. రెండు రోజుల ప్రపంచవ్యాప్త గ్రాస్ వసూళ్లు రూ.190.75 కోట్లుగా నమోదయ్యాయి.రెండో రోజు వసూళ్లలో హిందీ వెర్షన్ రూ.23 కోట్లు రాబట్టి ముందంజలో నిలిచింది. కన్నడ వెర్షన్ రూ.8.50 కోట్లు, తెలుగు వెర్షన్ రూ.3 కోట్లు వసూలు చేశాయి. తమిళంలో రూ.1.50 కోట్లు, మలయాళంలో రూ.40 లక్షలు వచ్చాయి.అయితే 'ధురంధర్ 2' రెండో రోజు రూ.80.72 కోట్లు, 'పుష్ప 2' రూ.93.80 కోట్లు, 'కేజీఎఫ్ 2' రూ.90.50 కోట్లు వసూలు చేశాయి. 'ఆర్ఆర్ఆర్' రెండో రోజు రూ.86.70 కోట్ల నెట్ సాధించింది. ఈ చిత్రాలతో పోలిస్తే 'టాక్సిక్' రెండో రోజు జోరు బాగా తగ్గింది.

# 'ప్రళయ్' గురించి లీకులిస్తున్న లోకబ్యూటీ



దక్షిణాది చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ కల్యాణి ప్రియదర్శన్ బాలీవుడ్ అరంగేట్రానికి సిద్ధమయ్యారు. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ -ప్రళయ్- చిత్రంతో హిందీ పరిశ్రమలో అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా కల్యాణి సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ.. ఈ మూవీ స్క్రిప్ట్ మొదటి పేజీ ఫోటోను షేర్ చేయడంతో ఈ లీకులు ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్‌గా మారాయి.ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన ప్రొడక్షన్ పనులు సాగుతున్నాయి. ముంబైలో షెడ్యూల్ చేస్తున్నారని సమాచారం. ఈ ఏడాది తన కుటుంబంతో కలిసి ఓనం పండుగను జరుపుకోలేకపోయానని కల్యాణి తెలిపారు. సాంప్రదాయ ఓనం -సద్య-తో పాటు పండుగ వేడుకలను మిస్ అవుతున్నా.. -ప్రళయ్- ప్రాజెక్ట్ కోసం పూర్తిగా దృష్టి సారించినట్లు కళ్యాణి పేర్కొన్నారు. పండుగ సంబరాలకు దూరమైనా.. కొత్త ప్రయాణం విషయంలో ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు కళ్యాణి అభిమానులతో షేర్ చేసారు. ఈ సినిమా కథాంశం ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని సమాచారం. ఒక -డిస్టోపియన్- నేపథ్యంలో -జాంబీ అపోకలిప్స్- ఎలిమెంట్స్‌తో కూడిన ఎమోషనల్ సర్వైవల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రానుంది. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఒక వ్యక్తి చేసే పోరాటాన్ని, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ముంబైలో వేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు హన్సల్ మెహతా కుమారుడు జై మెహతా దర్శకత్వం వహిస్తున్నారు. ఆయనకు ఇది దర్శకుడిగా తొలి సినిమా కావడం విశేషం